నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సంచిక : 103 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 11-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

జనులు పెక్కు బెరిగె జగమున నీనాడు
నేల బెరగపోయె నిక్కముగను
వనముమలన్ని తరిగి భవనములను గట్టె
పాడిపంటలెల్ల పలచబడియె

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# ఈ టైం లో సవరణ ఎందుకు..

- బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న

న్యూఢిల్లీ జూలై 10, (నీలగిరి ఎక్స్ ప్రెస్): బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య

-మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లకు
# గ్రీన్ సిగ్నల్

**42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు**

- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

హైదరాబాద్ జూలై 10, (నీలగిరి ఎక్స్ ప్రెస్): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి

-మిగతా 2 లో

42 శాతం






## సెలబ్రిటీలపై
# ఈడి కోరడా

- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్.. 29 మంది టాలీవుడ్
- ప్రముఖులపై ఈడీ కేసు నమోదు

హైదరాబాద్ జూలై 10, (నీలగిరి ఎక్స్ ప్రెస్): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులోకి ఈడీ ఎంటరైంది. విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్ సహా 29 మంది సినీ ప్రముఖులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదుచేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత,

-మిగతా 2 లో




## హైదరాబాద్ రోడ్ల నిర్మాణంలో
# జిహెచ్ఎంసి నిర్లక్ష్యం

జనానికి తప్పని తిప్పలు.



**వేసవిలో చేయాల్సిన పనులు వానాకాలంలో**

- శాఖల మధ్య సమన్వయం.. ప్రణాళిక లేకుండా అభివృద్ధి
- పనులపేరిట కోట్ల రూపాయల ప్రజాధనం వృథా
- వర్షాకాలంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దని జిహెచ్ఎంసి పైకి చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా
- గుత్తేదారులు ఇష్టారాజ్యంగాతవ్వకాలు ఎప్పుడు పూర్తిచేస్తారోనని జనంఎదురుచూపు.
- నాలుగేళ్లక్రితం మెదలైనపనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రహదారులు, వీధులు నగరవాసులకు నరకాన్ని చూపిస్తున్నాయి..
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" ఎక్స్ క్లూజివ్

హైదరాబాద్,జులై 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) బల్దియా నిర్లక్ష్యం హైదరాబాద్ను అబాస్ పాలు చేస్తుంది. వేసవిలో చేయాల్సిన పనులు వానకాలంలో చేస్తూ ఉండడంతో జనానికి తిప్పలు తప్పట్లేదు. శాఖల మధ్య సమన్వయం ప్రణాళిక లేకుండా అభివృద్ధి పనుల పేరిట కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా చేస్తోంది. వర్షాకాలంలో ఎలాంటి తవ్వకాలు చేపట్టవద్దని జిహెచ్ఎంసి

-మిగతా 2 లో








## నగరంలో.. 95శాతం
# కల్తీ కల్లే విక్రయం..

**కల్లు కాంపౌండ్ల అవసరం ఉందా....?**

- తాగేది కల్లేనా ...?
- ఈ పేద ప్రాణాలకు లెక్కలేదా?
- మామూళ్ల 'మత్తు'లో అధికారులు..
- చిత్తవుతున్న పేదల జీవితాలు..
- విచ్చలవిడిగా కల్లు కాంపౌండులు..
- బినామీ గీతకార్మికుల పేరుతో లైసెన్స్ లు
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం



హైదరాబాద్,జులై 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రాష్ట్రంలో ఒకప్పుడు ఈత, తాటి చెట్లు విపరీతంగా ఉండేవి. 50 ఏళ్ల నుంచి వ్యవసాయం, రహదారుల విస్తరణ, పట్టణాల పెరుగుదలతో చాలాచోట్ల చెట్లను కొట్టేశారు.

- ఈతచెట్లు లేనిచోట దుకాణాలు గతంలో హైదరాబాద్ నగర పరిసరాలలో విరివిగా కనిపించే ఈత, తాటి చెట్లు ఉండగా, ప్రస్తుతం నగరానికి 50 కిలోమీటర్ల లోపు అవి కనిపించడకుం డా పోయాయి. పట్టణాలకు 50 కి.మీ. లోపు తగినన్ని ఈత, తాటి చెట్లు లేకపోతే కల్లు దుకాణాలను మూసివేయాలి. మొదటి నుంచీ కల్లుకు గిరాకీ ఉండడంతో సహజ సిద్ధంగా

-మిగతా 8 లో

## హరిద్వార్ లో ఘనంగా
# గురు పౌర్ణమి ఉత్సవాలు .







- పాల్గొన్న రాందేవ్ బాబా
- ఉపాధ్యాయుడు దేశ భవిష్యత్ కు మూలస్తంభం..
- ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త జాతీయ సలహాదారు లయన్ డాక్టర్ గోపాల్ రెడ్డి ...
- భారతీయ విద్యావ్యవస్థ పునరుద్ధరణపై జాతీయ స్థాయిలో చర్చ ...

హరిద్వార్, జూలై 10, (నీలగిరి ఎక్స్ ప్రెస్): హరిద్వార్ లోని పతంజలి యోగపీఠం లో ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు జరిగాయి. భారతీయ శిక్ష బోర్డు ఆధ్వర్యంలో జాతీయ స్థాయి విద్యా సంభాషణ భారతీయ విద్యా పునరుజ్జీవన దిశగా

-మిగతా 8 లో

## ఈ టైం లో సవరణ ఎందుకు..

(మొదటి తరువాయి)
అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేద ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కూడా చేపట్టాయి. ఓటర్ల జాబితా సవరణ సమయంలో.. ప్రజల వద్ద ఉన్న ఆధార్, రేషన్ కార్డు,ఓటరు కార్డులను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఓటర్లను రీవెరిఫై చేసే సమయంలో ఈ మూడు కార్డులను గుర్తింపుగా తీసుకోవాలని కోర్టు సూచించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై స్టే విధించడం లేదని కోర్టు చెప్పింది. జూలై 28వ తేదీన మళ్లీ ఈ కేసులో విచారణ జరగనున్నది.

## సెలబ్రిటీలపై ఈడి కోరడా

(మొదటి తరువాయి)
నిధి అగర్వాల్, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు. ఇక సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లుయెన్సర్లలలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత వంటి పేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లపై ఈడీ కేసు నమోదుచేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఇప్పటికే యాంకర్లు విష్ణుప్రియ, రీతు చౌదరి, శ్రీముఖి, శ్యామలను విచారించిన విషయం తెలిసిందే. అదేవిధంగా 19మంది యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి.


## బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)
శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామన్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

### హైదరాబాద్ రోడ్ల నిర్మాణంలో

# జిహెచ్‌ఎంసి నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)
పైకి చెబుతున్న క్షేత్ర స్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. గుత్తేదారులు ఇష్ట రాజ్యంగా తవ్వకాలు చేసి వదిలేయడంతో ఎప్పుడు పూర్తి చేస్తారోనని జనం ఎదురుచూస్తున్నారు. నాలుగేళ్ల క్రితం మొదలైన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రహదారులు వీధులు నగరపౌరులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఇది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రోడ్ల పరిస్థితి. ఊపర్ షేర్వాని అందర్ పరేషాని అన్న సామెతకు నిదర్శనంగా గ్రేటర్ హైదరాబాద్ నిలుస్తుంది. జిహెచ్‌ఎంసి ఇంజనీర్ల నిర్లక్ష్యం నిధుల సమస్య గుత్తేదారుల అలసత్వంతో రహదారులు వీధుల్లో పౌరులు నరకయాతన అనుభవిస్తున్నారు. వరదనీరు, డ్రైనేజీ, తాగునీరు విద్యుత్ కేబుల్ లైన్ల పేరిట తవ్వకాలు జరుపుతున్నారు. పలు చోట్ల కొత్తగా వేసిన రోడ్లను ఇష్టారీతిన తవ్వి పడేస్తున్నారు. కొన్ని చోట్ల నాలాల నిర్మాణాలు ఏళ్లుగా నిలిచిపోగా మరికొన్ని పాడైన మ్యాన్ హెూల్స్ ను తవ్వి వదిలేయడంతో రోడ్లపై మురుగు పారుతోంది. ప్రణాళిక లేకుండా చేపడుతున్న పనులతో నగరవాసులు చుక్కలు చూస్తున్నారు. జిహెచ్‌ఎంసి హెచ్‌ఎండిఏ జలమండలి మధ్య సమన్వయ లోపం ఇంజనీర్ల పర్యవేక్షణ కొరవడంతో కొత్తగా వేసిన రోడ్లను తవ్వేస్తూ పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. జిహెచ్‌ఎంసి విజిలెన్స్ విభాగం చోద్యం చూస్తుండడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతోంది. ముషీరాబాద్ అంబర్పేట్ నియోజక వర్గాల్లోని ప్రధాన రహదారులు అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు నివాసం ఉండే ప్రాంతాలు కొన్ని అపార్ట్మెంట్స్ కాంప్లెక్స్ ఉన్న ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్న అధికారులు బస్తీలు కాలనీల్లో ఏళ్లుగా గుంతలమయమైనా పట్టించుకోవట్లేదు. సికింద్రాబాద్ నుంచి ముషీరాబాద్ ఆర్టిసి క్రాస్ రోడ్ వైపు వెళ్ళే ప్రధాన రహదారి ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ఏళ్లుగా గుంతలతో నిండి ఉండగా వరదతో ప్రమాదకరంగా మారుతోంది. ముషీరాబాద్ నుంచి రామనగర్ వైపు వెళ్ళే దారిలో గతంలో 36 లక్షలతో కొత్తగా డ్రైనేజీ పైపులైన్ కోసం రోడ్డు మధ్యలో తవ్వి డ్రైనేజీ పైపులు వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కవాడిగూడ, బోలక్పూర్, విద్యానగర్, గాంధీనగర్, బాగలింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం తైతర ప్రాంతాల రోడ్లు గొంతలమయంగా మారాయి. కాచిగూడ రైల్వే స్టేషన్ కు వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపుల వరదనీరు వెళ్ళేందుకు చేపట్టిన వరదనేటి డ్రైన్ నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఖైరతాబాద్ పెద్ద గణేష్ చౌరస్థా నుంచి మింట్ కాంపౌండ్ ను కలిపే రహదారిని సిసి రోడ్డుగా అభివృద్ధి చేయాలని జిహెచ్‌ఎంసి చేపట్టిన పనులు గందరగోళంగా మారాయి. ఇటీవలే మింట్ కాంపౌండ్ నుంచి సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు నాలా పనులు జరిగాయి. ఇప్పుడు మళ్ళీ పెద్ద గణేష్ రోడ్డును తవ్వడంతో స్థానికులతో పాటు వాహనదారులు సతమతం అవుతున్నారు. ఫార్ములా రేస్ కోసం నెక్లెస్ రోడ్ ఎన్టీఆర్ గార్డెన్ లోని కొంత భాగం కలిపి ఐమాక్స్ ఎదురుగా బీటీ రోడ్డు నిర్మించారు. ఇక్కడ వారాల కొద్దీ వర్షపు నీరు నిలుస్తోంది. సమస్యను వేసవిలోనే పరిష్కరించాల్సిన యంత్రాంగం ఆలస్యంగా మేల్కొని ఇప్పుడు తవ్వకాలు చేపట్టి పైపులైన్లు వేస్తుండడం గమనార్హం. ప్రజాభవన్ సమీపంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద డ్రైనేజీ పనులు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. రహమత్ నగర్ డివిజన్ లోని శ్రీరామనగర్లో ఏళ్లుగా రోడ్డుపై మురుగు పారుతోంది. ఇక మోరి నాలుగు నాలుగు రోజులు నిండుతా ఉంటది ఎవరు కేర్ చేస్తలేరు వాంతలు వస్తున్నాయి పిల్లలు షాప్ దగ్గరే ఉంది ఇక షాప్ లో కూసోవాలంటే వాంతలు వస్తుంది వాసన వస్తుంది ఇక ఎవరు కేర్ చేస్తలేరు ఎవరు చూస్తలేరు చేస్తలేరు నెలలో రెండు మూడు సార్లు నిండుతది. ఇక అది అట్లానే పోతాయి నల్ల వచ్చినక నల్ల నీళ్లు కూడా అట్లానే పోతాయి. దాంట్లోనే ఆ బూడద నీళ్లు కూడా అట్లానే డైనిజ్ నీళ్లు అంతా పోతాది దాంట్లో ఇక దానికి ఎవరు చేస్తారు ఎవరికి చేస్తారు








అట్లానే మహినేమ దినమా ఇతల హెూతి గా వానమాత ఇతనే నిండుత ఉంటది ప్లస్ అదొకటి జహెచ్‌ఎంసి వాళ్ళు కూడా యాక్షన్ తీసుకోవాలి. ఈ రోడ్స్ గురించి ఒకటి యాక్షన్ తీసుకోవాలి. ఇంకోటి ఇట్లా మనం మొత్తం పార్కింగ్ సరిగా లేక మొత్తం బైక్స్ మొత్తం బయట ఉంటాయి. ఒక వెహికల్ రానియకుండా ఒక ఎమర్జెన్సీ ఒక యంబులెన్స్ రావాలంటే కూడా రాదు మనకి. యంబులెన్స్ మెయిన్ మీ కోసం మెయిన్ రోడ్ వరకు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తది అన్నమాట. ప్రతి రెండు రోజుకి నేను ఫోన్ చేస్తా ఉంటా జహెచ్‌ఎంసి వాళ్ళకి. ఆయనకు రెగ్యులర్ ఫోన్ చేస్తే తర్వాత ఆయన నాకు కాల్ చేసి మీరు ఎవరని నాకే క్వశ్చన్ చేస్తుండు. పర్సనల్ గా వచ్చి విజిట్ చేసిండు నా స్టోర్ కి పైప్ లైన్ చేంజ్ చేయాలి. మనం ఏ గవర్నమెంట్ కి ఏం తిడతలేము ఇది ఒక టైం లో వేసింది పైప్ లైన్ ఇది దీనికి చేంజ్ చేసే టైం అయిపోయింది. ఇప్పుడు దీనిలో భూమిలో ఎంత సేమ్ సైజ్ ఉంది అది నార్మల్ గా మనం మన ఇంట్లో పెడుతున్నాం ఆ సైజ్ ఇది ఫస్ట్ మేము చిన్నప్పటి నుంచి ఇదే పుట్టి పెరిగినం ఫస్ట్ ఏ టైంలో వేసిరు 8 టైంలో అప్పటినుంచి ఇప్పటి దాకా అద చేంజెస్ అవ్వలేదు. మంజీరా పైప్లైన్ మరమ్మత్తుల కోసం హఫీస్పేట్ నుంచి లింగంపల్లి వరకు రోడ్డు తవ్వి కొత్త పైప్లైన్ వేశారు. ఏడాదైనా మళ్ళీ వేయకపోవడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చందానగర్ నుంచి అమీన్పూర్ రోడ్డు వర్షాలకు గుంతలమయంగా మారింది. దుండిగల్ మున్సిపాలిటీలో డ్రైనేజీ పనులు ముందుకు సాగట్లేదు. గండిమైసమ్మ చౌరస్థ నుంచి బహదూర్పల్లి సందయ్య కుంట వరకు 50 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు నత్తనాడకన సాగుతున్నాయి. మెదక్ ప్రధాన రహదారి కావడంతో వచ్చిపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బహదూర్పల్లి టెక్ మహింద్ర నుంచి జ్యోతిబా పూలే స్టేడియం వరకు దాదాపు 25 లక్షలతో నిర్మిస్తున్న పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. సికింద్రాబాద్ బోయిన్ చెరువు సమీపంలోని రహదారిపై రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్న తరుణంలో దారి మూసేయడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. కానాజీగూడ ప్రధాన రహదారిపై నాలా విస్తరణ కల్వట్టు నిర్మాణం నేపథ్యంలో ఆరు నెలలుగా రహదారిని ఇరువైపులా మూసివేసి అభివృద్ధి పనులు చేస్తున్నారు. గతంలో కల్వర్టు వద్ద నాలాలో వర్షపు నీరు నిలిచిపోయి కారని బస్తీలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే కల్వట్టు పనులు పూర్తి చేసి వర్షపు నీరు వెనక్కి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చంపపే డివిజన్ పరిధిలోని యాదగిరి నగర్ రాజరెడ్డి నగర్ ఈస్ట్ మారుతి నగర్ కారణీలో మురుగు ముంపు సమస్య పరిష్కారం కోసం రెండు కోట్లతో బాక్స్ డ్రైన్ ట్రాక్ నిర్మాణం చేపట్టారు. సాగర్ రోడ్డు సమీపం నుంచి రాజరెడ్డి నగర్ మూలమలుపు వరకు ట్రంక్ లైన్ పనులు చేశారు. సిసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. రాజరెడ్డి నగర్ పైభాగం యాదగిరి నగర్ ఈస్ట్ మారుతి నగర్ వరకు పనులు చేపట్టాల్సి ఉన్న మూడు నెలలుగా గుత్తేదారు చేతులఎత్తేశరు. ఇటీవల కురిసిన వర్షాలకు కారణంలోకి వరద వచ్చి రాజరెడ్డి నగర్లోని ఇళ్లల్లోకి చేరడంతో స్థానికులు తిప్పలు పడుతున్నారు. మూసాపేట్ సర్కిల్ మైసమ్మ చెరువు వద్ద చేపట్టిన మురుగునీటి దారి మళ్ళంపు పనులు రెండేళ్ళ అవుతున్నా పూర్తి కావట్లేదు. ఐడియల్ చెరువు వరద నాలా విస్తరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. పాత బస్తిలోని మౌలాకా జిల్లా గంగానగర్ కాలనీలో చేపట్టిన నాలా పనులు 2023 నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. అర కిలోమీటర్ పొడవున నెలకొన్న సమస్యను జిహెచ్‌ఎంసి పరిష్కరించలేకపోతుంది. ఇళ్ల మధ్య నుంచి నాలా కోసం రోడ్డును తవ్వడంతో రెండేళ్లుగా స్థానికులు నరకం చూస్తున్నారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఏ వీధిలో చూసినా ఏ దారిలో వెళ్ళినా రోడ్డు తవ్వుతూనో లేక తవ్వి వదిలేసిన దృశ్యాలు మురుగు పారుతున్న దారిలో కనిపించవంటే అతిశయోక్తి కాదు నాలాల నిర్మాణం అయితే పూర్తిగా ఆటకెక్కింది. ఓవైపు వర్షాలు దంచి కొడుతున్న దాదాపు నాలుగేళ్ల కింద మొదలైన పనులు సైతం ముందుకు సాగట్లేదు. జిహెచ్‌ఎంసి ఇప్పటికే 500 కోట్లను నాలాలపై ఖర్చు చేసింది. మిగిలిన పనులకు రెండో దశ నాలా పనులకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని అభ్యర్థించిన ఇప్పటివరకు సర్కార్ నుంచి హామీ లభించలేదు. పైగా కేంద్ర సర్కార్ నాలాల కోసం విడుదల చేసిన 250 కోట్ల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం బల్దియాకు అందించట్లేదు. నాలుగేళ్లుగా జిహెచ్‌ఎంసి వద్ద వ్యూహాత్మక నాలాల అభివృద్ధి పనుల బిల్లులు పేరుకుపోయాయి. దాదాపు 500 కోట్ల బకాయలు ఉన్నట్లు గుత్తేదారులు చెప్తున్నారు. బిల్లులు రాలేదని గుత్తేదారులు పనులు ఆపేయడంతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నగర రహదారులు వీధుల్లో జరిగే అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షించి కాలంతో సంబంధం లేకుండా కష్టాలు తీర్చాలని ప్రజలు వేడుకొంటున్నారు.

## 2025 జూలై 11, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
ఒక్కాదశి: జూలై 10 సా. 4:40 నుంచి జూలై 11 సా. 3:05 వరకు
దశమి: జూలై 11 సా. 3:05 నుంచి జూలై 13 రా. 4:20 వరకు
నక్షత్రం
ఉత్తరాషాఢ: జూలై 10 ఉ. 9:05 నుంచి జూలై 11 ఉ. 8:03 వరకు
రీతి (శ్రవణ): జూలై 11 ఉ. 8:03 నుంచి జూలై 12 ఉ. 7:02 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:17 - 5:04
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:59 - 12:50
అశుభ సమయాలు
రాహుకాలం: 12:20 PM - 1:57PM
యమగండం: ఉదయం 7:32 AM - 9:07AM
దుర్ముహూర్తం: ఉదయం 11:02 AM - 11:54AM
వర్జ్యం: ఉదయం 8:06 AM - 9:54AM

# మళ్లీ శంకుస్థాపనలేంటి?

• బీఆర్ఎస్ యూత్ నేతల విమర్శ



**వెల్దండ, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మండల నాయకుడు జంగిలి ప్రవీన్ మాట్లాడుతూ"గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు అదే పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఏమిటి?" అని ప్రశ్నించారు. "కల్వకుర్తి నియోజకవర్గంలో మంత్రుల బృందం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడాన్ని హర్షిస్తున్నాం. కానీ ఇంతకుముందే ప్రారంభమైన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ప్రజాధన దుర్వినియోగమే. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా?" అని ఎద్దేవా చేశారు. 2023 అక్టోబర్ 1న హరీష్ రావు ఆసుపత్రికి శిలాఫలకం వేశారని, వెల్దండ –చారకొండ బీటీ రోడ్డుకు మంజూరు అప్పుడే జరిగిందని గుర్తు చేశారు. "స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలకు తెరతీస్తోంది. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. ఓటమి ఖాయమైంది" అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ గౌడ్, జంగిలి రవి, మట్ట రఘు గౌడ్, గోరేటి రాజు, గోరటి దశరథం, బర్కాం గణేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తయారీలో బీఎల్‌వోల పాత్ర కీలకం

• కలెక్టర్ త్రిపాఠి



**నల్గొండ, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైనవారే ఓటర్లుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. బీఎల్‌వోలు ఇంటింటి తిరిగి వివరాలు సేకరించి, తప్పులేని జాబితా రూపొందించాలి. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి తహసిల్దార్ హేమలత, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

• అంధత్వ నిర్మూలనకు ఐక్యత ఫౌండేషన్ కృషి

**కల్వకుర్తి, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాస్క్– సీఓఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఆరో రోజుకు చేరింది. శంకర నేత్రాలయ వైద్య బృందం సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు విశేష సేవలు అందుతున్నాయి. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "నియోజకవర్గవ్యాప్తంగా సంపూర్ణ అంధత్వ నిర్మూలన లక్ష్యంగా ప్రతి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందారు. ఆరు రోజులుగా 5000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 2600



మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించాం. వీరిలో 170 మందిని శుక్లాల సర్జరీకి ఎంపిక చేసి, 79 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు



పూర్తయ్యాయి. 2000 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశాం" అని తెలిపారు. రేపటితో కంటి పరీక్షలు ముగియనున్నా, శుక్లాల ఆపరేషన్లు ఆదివారం వరకు కొనసాగనున్నాయని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు చూపు అందించడమే తమ లక్ష్యమని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ పోచమ్మ దేవస్థానంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**గజ్వేల్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గజ్వేల్ నియోజకవర్గంలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ దేవాదాయ శాఖ దేవస్థానానికి నూతనంగా నియమితులైన చైర్మన్ కప్పర అను గీత మరియు డైరెక్టర్లు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రైతు వేదికలో బీఎల్‌వోలకు శిక్షణ




**ఆమనగల్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పారదర్శక ఓటరు జాబితా తయారీ కోసం బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వో) అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆమనగల్ రైతు వేదికలో నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో నాణ్యత, అర్హులైన ఓటర్ల నమోదు వంటి అంశాలపై ట్రైనర్లు బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఈఆర్వో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ సబావట్ శ్రీను, తహసీల్దార్ ఆమనగల్ సిహెచ్.లలిత, డిటి వినోద్ కుమార్, ఎలక్షన్ డిటి రాఘవేందర్, మాస్టర్ ట్రైనర్లు, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న బీఎల్‌వోలు తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నాణ్యంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు.

# మౌలిక సదుపాయాల పనుల్లో వేగం పెంచాలి

• కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
జిల్లాలో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా మంజూరైన పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలి. గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలి" అని సూచించారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్, పీఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల భవనాల ప్రణాళిక, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ గదులు, అదనపు తరగతి గదులు, వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్, 73 అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో 30వ గిరి ప్రదక్షిణ

• భక్తిశ్రద్ధలతో గురుపూర్ణిమ ఉత్సవాలు



**జగిత్యాల, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గురుపూర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో 30వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శ్రీ సురేశ్ అథ్మారం గురువుగారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు పాల్గొనడం విశేషం. భక్తులు "శ్రీ రామ జయ రామ జయ జయ రామ" నామస్మరణతో కోటలుగా భజనలు చేస్తూ కొండగట్టు పర్వతాన్ని ప్రదక్షిణ చేశారు. వాయిద్య సంగీతాల మధ్య సాగిన ఈ పాదయాత్ర ఆధ్యాత్మిక పరవశాన్ని కలిగించింది. రామభక్తుల నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో వాసవి కాపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, రామసేతు అధ్యక్షుడు పైడా శ్రీనివాసు, పలువురు హనుమాన్ భక్తులు పాల్గొని ధర్మబోధ, సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. "గురువులకు ఆశీస్సులు తీసుకోవడం, రామనామ జపంతో ప్రదక్షిణ చేయడం అనునిత్య సాధనగా మారాలి" అని గురువులు ప్రబోధించారు.

# గురుపౌర్ణమి సందర్భంగా శాతవాహన వైస్ ఛాన్సలర్‌కు సన్మానం



**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గురుపౌర్ణమి సందర్భంగా బీజేపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఉమేష్ కుమార్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల రమేష్, నరహరి లక్ష్మారెడ్డి, పోలు సత్యనారాయణ, పుప్పాల రఘు, అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్, పొన్నాల రాము, గోదారి నరేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఉమేష్ కుమార్‌ను గురుపౌర్ణమి సందర్భంగా సత్కరించడం ద్వారా గురువుల గౌరవాన్ని ప్రతిబింబించామని నేతలు తెలిపారు. కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు, శాలువాలు, అభినందన సందేశాలు అందజేశారు.

## బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనిస్తున్నారు

● పాండురంగారెడ్డి



మహేశ్వరం, జూలై 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అదినేత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేసారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేది. తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది. కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారు తప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను,తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తెలియజేశారు.

## ఎలిగేడు పాఠశాలలో కాంప్లెక్స్ వర్క్‌షాప్



ఎలిగేడు, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ అంశాల్లో విద్యార్థుల్లో రీడింగ్, కాంప్రహెన్షన్ సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో మండల రిసోర్స్ పర్సన్స్ పులి వెంకటేశ్వర్ రెడ్డి, యుగేందర్, భాస్కర్, రాజేష్ కుమార్ శిక్షణను అందించారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ నరేంద్ర చారి మాట్లాడుతూ“కలెక్టర్ విజన్ & మిషన్‌కు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో రీడింగ్ కాంప్రహెన్షన్‌లో కనీసం 8 శాతం అభివృద్ధి సాధించాలి” అని సూచించారు. వర్క్‌షాప్ అబ్జర్వేషన్‌కు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ కిరణ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం గండ్ర దేవేందర్ రావు, సీఆర్పీ లక్ష్మినారాయణ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సభాస్థల పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అమరేందర్



కల్వకుర్తి, జూలై 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని నేడు 100 పడకల ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమం సభాస్థలని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అమరేందర్, ఆర్డీవో శ్రీను, తహసిల్దార్ ఇబ్రహీం, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, బృంగి ఆనంద్ కుమార్,శానవా జ్ ఖాన్, నాయకులు దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో 111 మంది లబ్ధిదారులకు రూ.26.39 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ“ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాం” అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నీలగిరి ఎక్స్ ప్రెస్ వార్తకు స్పందించిన అధికారులు






నీలగిరి ఎక్స్‌ప్రెస్
www.neelagiriexpress.in
10 Jul 2025 - Page 8

పెద్దపులి నాగారం గ్రామంలో..
విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

●దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు
●స్కూల్ గోడకి ట్రాన్స్ఫార్మర్ అనుకొని ఉండడంతో.. చిన్న పాటి గాలికి మంటలు ఎగిసిపడుతున్నయా

మహేశ్వరం,జులై 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అవి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి తెలియజేయడం జరిగింది ఉన్నటువంటి హనుమాన్ వేప చెట్టు ఉండడం వల నాలుగు ఐదు ఇండ్లలో జరుగుతుంది ఈ విషయా కి తెలియజేయడం జరిగింది గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్ల చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుండి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.



( నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్

● కదిలి వచ్చిన అధికారులు సమస్యను వెంటనే.. పరిష్కారం చేసిన మహేశ్వరం ఏ ఈ చక్రపాణి


మహేశ్వరం,జులై 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు. మరియు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం అనుకోని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నాయి. దయచేసి మమ్మల్ని కాపాడండి అంటూ విద్యార్థులు చెప్పడంతో గ్రామంలో ఉన్న కరెంట్ తీగలకు చెట్ల కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది అలాగే ఆ యొక్క స్కూల్ దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫారం ని తొందరగా.. తరలించాలని కోరగా వెంటనే స్పందించిన అధికారులు.. వీలైనంత తొందరలోనే.. అక్కడినుండి ట్రాన్స్ఫారం తీసి పక్కకు ఏర్పాటుచేసిన దానిపై పెట్టిస్తానని ఏఈ చక్రపాణి మహేశ్వరం తెలియజేయడం జరిగింది.

## ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పణ



మహేశ్వరం,జులై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగాగత సంవత్సరం పౌర్ణమి రోజున బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా బొడ్రాయి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది తదుపరి బొడ్రాయికి ప్రతి ఇంటి నుండి బోనం తీసుకోవచ్చు నైవేద్యం ఎక్కించారు మన గ్రామ దేవత బొడ్రాయి గ్రామం లో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ పెంటల కుమారి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సాగునీటి చైర్మన్ సిహెచ్ . యాదయ్య, ఆవుల నర్సింహా, ఆవుల అశోక్, మాధురి చంద్రయ్య,మరియు, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



ఎలిగేడు, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎలిగేడు మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, మధ్యాహ్నం హారతి, అనంతరం ప్రసాద వితరణ, సాయంత్రం పల్లకి సేవ నిర్వహించడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాయిబాబా దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించబడింది.

## మాల్ నైట్ బస్సు పునఃప్రారంభం




యాచారం, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వ్యాపార కేంద్రం నుండి హైదరాబాద్ (ఎంజీబీఎస్)లిలికు నడిచే నైట్ హాల్ట్ బస్సు శుక్రవారం ఉదయం 5 గంటలకు పునఃప్రారంభమైంది. లాక్‌డౌన్ అనంతరం రద్దైన ఈ బస్సు తిరిగి ప్రారంభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ“ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు డిపో మేనేజర్ వెంకట్ నర్సిప్ప, సీఐ రాజేష్ సర్వే చేసి బస్సు తిరిగి నడిపే ఏర్పాట్లు చేశారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని మాల్ నైట్ హాల్ట్ బస్సు పునఃప్రారంభం చేయడం జరిగింది” అని తెలిపారు.ా ఈ బస్సు హైదరాబాద్ నుండి మాల్ నైట్ హాల్ట్ చేసి, ఉదయం 5 గంటలకు మాల్ నుండి హైదరాబాద్ వైపు యాచారం, ఇబ్రహీంపట్నం మార్గంగా ప్రయాణిస్తుంది. మండల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ, డ్రైవర్ యాదయ్య, కండక్టర్ జంగయ్య, ఈడబ్ల్యూ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేట్ డ్రైనేజీ సమస్యపై స్పందించిన హన్మంత్ రెడ్డి



దుండిగల్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట్ పరిధిలోని కె.వి.ఆర్ వ్యాలీ వాసులు ఎదుర్కొంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి స్పందించారు. ఆయనను కలిసి సమస్య వివరించగా, హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పై అధికారులతో చర్చించి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవం రెడ్డి, పద్మ రావు, మనోజ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్, ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి సేవల అద్భుతం

● వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత




హైదరాబాద్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) అరణ్య భవన్‌లోని ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ నరేష్ దండు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. పర్యావరణ పరిరక్షణ సమితి లోగో ఆవిష్కరణ అనంతరం కల్వ సుజాత మాట్లాడుతూ "చెట్టు = అమ్మ" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతున్న సంస్థ సభ్యులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ఒక సంస్థ బాధ్యత మాత్రమే కాక, ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా సమాజం మొత్తం పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తానని కల్వ సుజాత హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ సమితి

చెట్టు = అమ్మ

Reg No. 643/2025

Nurture Nature, Promote Wellness

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# చదువు కంటే సంస్కారమే గొప్పది

● పరిసరాల రక్షణకు యువత ముందంజలో ఉండాలి: డా. కరుణ రూపుల




హైదరాబాద్, జూలై 10(నీలగిరి ఎక్స్ ప్రెస్): "విద్య అంటే పుస్తకాలకే పరిమితమై ఉండకూడదు. విద్యార్థి వ్యక్తిగా ఎదగాలంటే, సామాజిక బాధ్యతతో కూడిన సంస్కారం అవసరం. ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత" అని ఉస్మానియా యూనివర్సిటీ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. కరుణ రూపుల అన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ నరేష్ దండు, తన గురువైన డా. కరుణ గారిని కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డా. కరుణ మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండటం అభినందనీయం అని ఆమె నరేష్‌ను ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ సమితి చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలియజేసిన నరేష్ దండు విద్యార్థులకు పౌష్టికాహారం, ప్రకృతిపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కొన్ని కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నట్టు వివరించారు. ఇలాంటి ప్రాజెక్టులు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి సైన్స్ విద్యార్థి ప్రకృతిపై ప్రేమ, కట్టుబాటు కలిగి ఉండాలని డా. కరుణ హితవు పలికారు. భవిష్యత్ తరాల కోసం ప్రకృతి సంరక్షణ ఎంతో అవసరమని, అలాంటి చైతన్యం పుట్టేలా విద్యార్థుల్లో మార్పు రాబట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.

# బోనాల పండుగకు ప్రభుత్వ సహకారం

● విజయశాంతి



మూసాపేట, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ, ప్రముఖ నటి విజయశాంతి పేర్కొన్నారు. గురువారం కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె టీ పీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం విడుదల చేసిన చెక్కులను ఆలయ కమిటీలకు పంపిణీ చేశారు. "తెలంగాణలో తొలి పండుగగా భావించే బోనాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది" అని బండి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, ఎస్సీ,బీసీ సెల్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మరియు ఖిల్లా మైసమ్మ తల్లిని దర్శించుకున్న దేప భాస్కర్ రెడ్డి



మీర్ పేట్,జులై 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్లో అల్మాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం ఖిల్లా మైసమ్మ తల్లిని రామకృష్ణ పురం డివిజన్ చైర్మన్ సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి లింగస్వామి గౌడ్ జ్ఞానేశ్వర్ యాదవ్ శేఖర్ ముదిరాజ్ శ్రీశైలం పెద్దవూర సైదులు సందీప్ నబి శ్రీధర్ హరి విప్లవ రెడ్డి మరియు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాథుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం జులై 10(నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాథుని ఆలయాన్ని సందర్శించిన బిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది," అని అన్నారు.తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మానకొండూరు, జూలై 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువారం మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని సాయిబాబా మందిరంలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ,ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదాలు అందజేశారు. అంతకు ముందు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజిత్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, చెలిగంటి సంపత్, ముక్కెర సతీష్ కుమార్, ఎం రామకృష్ణ, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, మాతంగి సహదేవ్, అంజయ్య, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, కుంభం చిరంజీవి, బాకారపు రమేశ్, సునీల్, గట్టు శ్రీధర్, మహేందర్ గౌడ్, రావుల రవిగౌడ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

● సమీక్షలో డాక్టర్ వెంకటరమణ



కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన ఆశా ఫెసిలిటేటర్లు, మహిళా సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సాధారణ డెలివరీకి ప్రోత్సాహం, 100% స్క్రీనింగ్, ఉచిత మందుల పంపిణీ, పోషకాహార పునరావాస కేంద్రాలకు తరలింపు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జులై 14, 17 తేదీల్లో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లో సమావేశంలో సీజనల్ వ్యాధుల నివారణ, ఆన్‌లైన్ రికార్డుల నిర్వహణపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి, డాక్టర్ సనా జవేరియా, విమల, స్వామి, రామనాథం, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధిపై మంత్రి అడ్లూరి సమీక్ష



జగిత్యాల, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు, కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, ధర్మపురి, కొండగట్టు ఆలయాల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది. "2027 గోదావరి పుష్కరాల వరకు ధర్మపురిని అద్భుతంగా తీర్చిదిద్దుతాం. రైతులకు సాగునీటిలో ఇబ్బందులు లేకుండా, యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి" అని మంత్రి సూచించారు. 'జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా. నూతన డిగ్రీ కాలేజ్, స్టడీ సర్కిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తా. ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు తెచ్చే బాధ్యత నాది" అని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

# శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి..గురువు

• శ్రీరాములు అందెల



**మీర్పేట్,జులై 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రసిద్ధ గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమందూరి శేషాచార్యులు కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురు సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా వేద పండితుని ఆశీస్సులు తీసుకున్న బీజేపీ నేత



**హుజురాబాద్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం వీణవంక మండల కేంద్రంలో వేద పండితుడు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“భారతదేశం గొప్ప గురు పరంపర కలిగిన దేశం. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే భావనతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దైవంతో సమానమని భావించాలి. వేద కాలం నుంచే గురు–శిష్య బంధం కొనసాగుతోంది. బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా గురువులను సత్కరించే కార్యక్రమాలు నిర్వహిస్తోంది” అని తెలిపారు. శ్రీరామునికి వశిష్ఠుడు, శ్రీకృష్ణునికి సాందీపని మహర్షి, అర్జునుడికి ద్రోణాచార్యులు, వివేకానందునికి రామకృష్ణ పరమహంస వంటి ఉదాహరణలు ఇచ్చి గురువు లేనిదే మానవ జీవితం వ్యర్థం అని పేర్కొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులందరికీ వందనాలు తెలియజేశారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు





• డీఎస్పీ నరేందర్ గౌడ్

**మనోహరాబాద్, జూలై 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్** మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం కాళ్లకల్ గ్రామంలోని కాలనీలలో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించినట్టు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావ్ ఆదేశాల మేరకు సుమారు 300 ఇళ్లను సోదాలు చేయడం జరిగింది అని అన్నారు. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల్లో అక్రమ మద్యం 249 లిక్కర్ బాటిళ్లు,23 బీరు బాటిళ్లు పట్టుకుని కేసులు నమోదు చేశారు. పత్రాలు మరియు నెంబర్ ప్లేట్ సరిగా 82 వాహనాలను అదుపులోకి తీసుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా పూజారులకు సన్మానం



**సంగారెడ్డి, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పటాన్‌చేరు నియోజకవర్గం రామచంద్రపురం సాయినగర్ కాలనీలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా పూజారులను సన్మానించి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ“మనిషి జీవితంలో ప్రతి అడుగులోనూ, ప్రతి అంశంలోనూ ఒక గురువు పాత్ర ఉంటుంది. తరగతి గదిలో కనిపించే గురువుతో పాటు, జీవితంలో దాగి ఉన్న గురువులను గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత” అని తెలిపారు. కార్యక్రమంలో ఆదేల్లి రవీందర్, వెంకట్ నర్సింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, అనిల్ చారి, ఆనంద్ కృష్ణ రెడ్డి, ఐలేష్ వెంకటేష్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు స్థలాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు



**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మల్కాపూర్, చింతకుంట ప్రాంతాల్లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను బీఆర్ఎస్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఒడితల సతీష్ కుమార్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థలాలపై నిబంధనల సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై పరిశీలన చేశారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకుంటామని నేతలు హామీ ఇచ్చారు.

## అబాకస్ పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థులు మెరిశారు. ఇ. అన్విత మొదటి బహుమతి, జి. మ. హర్షిత్ రజత పతకం, ఎండీఏ ఇస్లాం రన్నర్‌టోప్ సాధించారు. ఈ సందర్భంగా డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ “అబాకస్ ద్వారా మేధస్సు, ఏకాగ్రత పెరుగుతుంది” అని తెలిపారు. విజేతలకు అభినందన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హుందాతనంతో రాజకీయాలు చేయాలి



**హనుమకొండ, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బీఆర్ఎస్ కార్పొరేటర్లు హుందాతనంతో రాజకీయాలు చేయాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. గురువారం హనుమకొండ కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రాజాలీ, పోతుల శ్రీమాన్ మాట్లాడారు. “10 ఏళ్ల పాలనను 18 నెలలతో పోల్చడం అనేది బీఆర్ఎస్ పనితనాన్ని చూపుతోంది. అమృత్, స్మార్ట్ సిటీ నిధుల అభివృద్ధిలో మీ పాత్ర శూన్యం. కాంగ్రెస్ డివిజన్లకు చిన్నచూపు, దేవాదాయ శాఖకు నిధుల కేటాయింపు లోపం, స్మార్ట్ సిటీ నిధుల వెనకడుగు వంటి అంశాలపై చర్చకు మేము సిద్ధం” అని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్ని డివిజన్లకు సమవుజ్జి నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. “ప్రతిపక్షాన్ని గౌరవించే నాయకత్వం, ప్రజా సమస్యలపై పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం” అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మామిండ్ల రాజు, నెక్కొండ కవిత కిషన్, ఏనుగు మానస రామ్ ప్రసాద్, గుంటి రజిత్ శ్రీనివాస్, కుమార్ యాదవ్, భారత్ కుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జూలై 11న సిరిసిల్ల బీజేపీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆర్యవైశ్య భవన్ (నేతన్న విగ్రహం) వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి జిల్లా, రాష్ట్ర నేతలు, మండల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, సీనియర్ కార్యకర్తలు హాజరుకానున్నారు.

## పాండురంగ స్వామి జాతరలో పాల్గొన్న బీజేపీ నేతలు



**అంగడిపేట్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండలంలోని అంగడిపేట్ గ్రామంలో నిర్వహించిన పాండురంగ స్వామి జాతర మహోత్సవంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నరసింహ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. పాండురంగ స్వామి ఆశీస్సులు పొందేందుకు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

## పేదవారికి ఉచిత కంటి శస్త్రచికిత్స

• రేకుర్తి దవాఖాన సేవా కార్యక్రమం



**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గట్టుభూత్కూర్ ప్రాంతానికి చెందిన 17 మంది పేదవారికి ఉచితంగా కంటి క్యాటరాక్ట్ శస్త్రచికిత్స నిర్వహించి, రేకుర్తి కంటి దవాఖాన నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని డాక్టర్ స్వాతిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ చిదురు సురేష్, వైస్ చైర్మన్ – రేకుర్తి కంటి దవాఖాన మాట్లాడుతూ“పేదవారికి కంటి ఆరోగ్యం అత్యంత కీలకం. ఉచిత శస్త్రచికిత్స, మందులు, కంటి అద్దాలు అందించడం ద్వారా వారి జీవన నాణ్యత మెరుగుపడుతుంది” అని తెలిపారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ..



హబ్సిగూడ, జులై 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హబ్సిగూడలో గవర్నమెంట్ స్కూల్ పిల్లలకి మరియు అంగన్వాడి పిల్లలకి సాధినేని గీత ఆధ్వర్యంలో నోట్ బుక్కులు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్ మరియు మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ, ప్రధాన కార్యదర్శిలు చింతకింది ప్రవీణ్ చెల్లోజు, ఎల్లా చారి, బానోత్ రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, కొండేరు స్రవంతి, అనంతలక్ష్మి, ఉమ, కాలనీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, భరత్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జన్మదినాన్ని పురస్కరించుకొని చీరల పంపిణీ



కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆర్యవైశ్య మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాకేష్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్థికంగా వెనుకబడిన 55 మంది ఆడపడుచులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాత బజార్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నలుమాచు విజయ్, ప్రధాన కార్యదర్శి బీరెల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎలుగూరి సురేష్, విశ్వనాథం, సురేందర్, రంజిత్, రాజేందర్, శ్రీధర్, సురేష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలకు ఆహ్వానం

మానకొండూరు, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని జూలై 11న గన్నేరువరం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. బస్టాండ్ ఆవరణలో ఉదయం 11:11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల నేతలు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకానున్నారు. మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఈ మేరకు ఆహ్వానం తెలిపారు.

## ఒంటరిగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి

● కరీంనగర్ సీపీ హెచ్చరిక



కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఇంట్లో ఒంటరిగా నివసించే వారు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సూచించారు. ఇటీవల త్రీ టౌన్ పరిధిలో నిద్రిస్తున్న మహిళ మెడలోని పుస్తెల తాడును దుండగులు లాక్కెళ్లిన ఘటనను ఆయన గుర్తుచేశారు. త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జాన్ రెడ్డి, సిబ్బంది చురుకుగా స్పందించి నిందితులను పట్టుకుని, సొత్తును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి తలుపులు, గడియలు సురక్షితంగా వేసుకోవడం, బంగారు ఆభరణాలు, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచడం, సీసీ కెమెరాలు, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరమని తెలిపారు. ఇంట్లో వెలుగులు వెలిగించి ఉంచడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి సూచనలు చేశారు. అపార్ట్‌మెంట్లలో వాచ్‌మెన్‌ను నియమించడం, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం, కాలనీల్లో రాత్రి గస్తీ నిర్వహించడం వంటి చర్యలు నేరాల నివారణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నేరాలను నియంత్రించవచ్చని, అందరూ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ గౌస్ ఆలం పిలుపునిచ్చారు.




## గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ నేతల సత్కార కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువులు, సాంప్రదాయ కళల మాస్టర్లు, పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులు సత్కారం పొందారు. “గురువు పరబ్రహ్మ స్థానం కలిగినవాడు. విద్యార్థులు గురువులను గౌరవించి, వారి మార్గదర్శకంలో నడవాలి. ప్రభుత్వాలు, ప్రైవేట్ యాజమాన్యాలు గురువులకు సకాలంలో జీతాలు ఇవ్వాలి” అని నేతలు సూచించారు. కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, కన్వీనర్ గరిపెల్లి ప్రభాకర్, పట్టణ శాఖ, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా అధ్యాపకులను సన్మానించిన విద్యార్థులు



మెట్ పల్లి జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఈ రోజు గురు పౌర్ణమి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఇస్రో సైంటిస్ట్ సత్యనారాయణ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులను ఘనంగా శాలువతో సన్మానం చేశారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గురు పౌర్ణమి పురస్కరించుకొని కళాశాల అధ్యాపక గురువులను సన్మానించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటకుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకుల పాఠశాలలో గురుపౌర్ణిమ వేడుకలు



వెల్దండ, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండలంలోని గుండాల గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకుల పాఠశాలలో గురుపౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత గురువు మంకాల దిలీప్ రాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆధ్యాత్మిక విలువలపై సందేశం ఇచ్చారు. ఆషాఢ మాసంలో పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగను గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. “గురువు ఆశీస్సులు పొందితే జీవితంలో విశేష ఫలితాలు లభిస్తాయి. భక్తి భావనతో గురువులను గౌరవించాలి” అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమన్ కుమార్, ఉపాధ్యాయులు కోడం భాస్కర్, చంద్రబాబు, సంగీత గురువులు సర్వజ్ఞ వినోదిని, శ్రీనివాస్, మోజెస్, జాషువా, వీరస్వామి, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఇంటీరియర్ డిజైనింగ్ స్టూడియో ప్రారంభం




సదాశివపేట, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఇంటీరియర్ డిజైనింగ్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, రూరల్ మండల అధ్యక్షులు కర్ణ ఆదిత్య, లక్ష్మణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ స్టూడియో సేవలు అందించనుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం నేతలు స్టూడియోను సందర్శించి అభినందనలు తెలిపారు.


## 100 ఏళ్లైనా ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు

### --బిల్‌గేట్స్



**న్యూఢిల్లీ జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది.దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

## ఇజ్రాయిల్ దళాలు గాజాపై దాడి.. 55 మంది పాలస్తీనియన్లు మృతి



**గాజ జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెల్లవారుజాము నుండి ఇజ్రాయిల్ దళాలు గాజాపై దాడుల్ని ప్రారంభించాయి. గురువారం వైమానిక, భూతల దాడులకు గాజాలో 55 మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఈ దాడులపై ఐక్యరాజ్యసమితి తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయిల్ ఇంధనాన్ని నిలిపివేయడం వల్ల విద్యుత్ సరఫరా ఆగిపోయి ఆసుపత్రుల్లో రోగులు చనిపోతున్నారని వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## బ్రిడ్జి కూలిన ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య..

### గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు



**వడోదర జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది.వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించలేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి' అని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయిందని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# టీజీఎంసీ దాడులపై ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ఆందోళన





**కరీంనగర్, జూలై 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) విస్తృత తనిఖీలతో గ్రామీణ ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపి వైద్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. "మేము నకిలీ వైద్యులు కాదు. ప్రజలకు అత్యవసర సమయంలో సేవలందిస్తున్నాం" అని వారు స్పష్టం చేశారు. దివంగత సీఎం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో తమ సేవలను గుర్తించి కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోలేదని, తెలంగాణ ఉద్యమంలో తమ సేవలను గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం శిక్షణ పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చినా, అది అమలుకాకపోయిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం మ్యానిఫెస్టోలో తమ సమస్యను ప్రస్తావించినప్పటికీ, శిక్షణ పునఃప్రారంభం ఇంకా జరగలేదని తెలిపారు. కరోనా కాలంలో గ్రామీణ ప్రజలకు ప్రాణాలకు తెగించి సేవలందించిన తమను టీజీఎంసీ దాడుల ద్వారా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. టీబీ, పోలియో, ఎయిడ్స్ వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని తెలిపారు. "మాకు సరైన రక్షణ కల్పించి, శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలి. శిక్షణ పొందని వారికి పునఃశిక్షణ కల్పించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కాసం రవీందర్ రెడ్డి, దొంతుల మనోహర్, చెన్నమాధవుని నరసింహారాజు, బెజ్జంకి రవీందర్, మిట్టపల్లి రాజమౌళి, కుసుమ శంకర్, కంకణాల ప్రభాకర్ రెడ్డి, కొల్ల సంజీవరెడ్డి, యాదగిరి సంపత్, పైడిపల్లి భీమయ్య, నూతి శ్రీనివాస్, గుడిపాటి సమ్మిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో.. 95శాతం కల్తీ కల్లే విక్రయం..

(మొదటి తరువాయి)
చెట్ల నుంచి తీసే కల్లు స్థానంలో మత్తు రావడానికి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్, డైజోపామ్, అల్ప్రాజోలమ్ వంటివి కలిపి కల్లును విక్రయిస్తుండడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడింది. అందుకు తాజా సంఘటనే నిదర్శం. కూకట్‌పల్లి చుట్టుపక్కల ఉన్న కల్లు దుకాణాల్లో రెండు మూడు రోజుల కిత్రం కల్లు తాగిన వారిలో నలుగురు మృతి చెందగా.. 31 మందికి పైగా అస్వస్థతతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. కల్తీ కల్లు విక్రయంలో ఎక్సైజ్ శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని పలువురు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. మందు కల్లుతో అనారోగ్య సమస్యలు రావడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నగరంలో ఆ కల్లును తయారుచేసి విక్రయించే దుకాణాలను మూసివేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గీత కార్మికులకు ఉపాధి పేరుతో నగరంలో ఆయా దుకాణాలను ప్రభుత్వం తెరిపించడంతో విక్రయాలు చేపట్టారు. ఎలాంటి కల్లును విక్రయించాలన్న దానిపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో 95 శాతం మందులతో తయారు చేసిన కల్లునే విక్రయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

**– నిబంధనలు బేఖాతరు**

నగరంలో నిర్వహిస్తున్న కల్లు దుకాణాల సొసైటీలు ఈత చెట్ల నుంచి తీసిన కల్లునే విక్రయించాలన్న నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మందులతో తయారు చేసిన కల్లును కాంపౌండ్‌లలో విక్రయిస్తుండడం తో ఆ కల్లు తాగిన వారు అస్వస్థతకు గురువుతున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈత చెట్లు లేని చోట వందలాది సంఖ్యలో కల్లు దుకాణాలకు ప్రభుత్వం ఎలా అనుమతిస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**– నిషా కోసమే..**

నగరానికి ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారిలో మెజారిటీ ప్రజలు నిషా కోసం కల్లు తాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరంలో విక్రయించే కల్లులో మత్తు తీవ్రత ఎక్కువగా ఉండడంతో కల్లు తాగే వారితో దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట లాంటి ప్రాంతంలో ఉన్న కల్లు దుకాణాలకు రోజూ 150–200 మంది కల్లు తాగేందుకు వస్తున్నట్లు అక్కడి దుకాణాల నిర్వహకులు పేర్కొంటున్నారు. నగరంలో ఉన్న కల్లు దుకాణాలన్నీ పేద, మధ్య తరగతి, కూలీలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఉన్నాయి.

# హరిద్వార్ లో ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు .

(మొదటి తరువాయి)
పవిత్రమైన గురు పౌర్ణమి సందర్భంగా పతంజలి యోగపీఠం, హరిద్వార్ లో దేశవ్యాప్తంగా ప్రముఖబి విద్యావేత్తలు, పాలసీ నిర్ణేతలు, పాఠశాలల నాయకులు సమావేశమై భారతీయ విద్యావ్యవస్థ పునరుద్ధరణపై జాతీయ స్థాయిలో గొప్ప దిశానిర్దేశక చర్చ జరిపారు. ఈ మహా సమావేశాన్ని యోగరుషి పూజ్య స్వామి రామ్‌దేవ్ బాబా జీ నేతృత్వంలో జరిగాయి. ఈ b సందర్భంగా స్వామి జీ అందరికీ ఆశీస్సులు అందిస్తూ, భారత భవిష్యత్తును మలచే గురువుల పవిత్ర పాత్రను గుర్తు చేశారు. భారతీయ శిక్ష బోర్డు చేస్తున్న ప్రయత్నాలను ఆయన హర్షంతో అభినందించి, సంస్కృతి, సదాచారం, స్వాభిమానం ఆధారంగా భారతీయ విద్యా విలువలను తిరిగి తీసుకురావాలన్నారు. ముఖ్య అతిథులుగా
డా.ఎన్పీ సింగ్ సీఈఓ, భారతీయ శిక్ష బోర్డు డా. కుల్భూషణ్ శర్మ జాతీయ అధ్యక్షులు, నీసా డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త టిఆర్ఎస్ ఏంఏ మరియు ఎన్ ఐఎస్ ఏ జాతీయ సలహాదారు అనిల్ జీ– నీసా కార్యదర్శి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వచ్చిన సీనియర్ ప్రిన్సిపాళ్లు, విద్యా పరిశోధకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎన్పీ సింగ్ మాట్లాడుతూ, విదేశీ విధానాల ఆధీనంలో ఉన్న ప్రస్తుత విద్యావ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, సంస్కృతం, ఆయుర్వేదం, గురుకుల పద్ధతి మొదలైన భారతీయ జ్ఞాన సంపదను ఆధునిక శాస్త్రీయ విద్యతో కలిపి విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కలిగించడమే లక్ష్యమన్నారు. బి ఎస్ బి బోర్డు కాదు, అది భారతీయ ఆత్మను మేల్కొలిపే ఉద్యమం" అని స్పష్టం చేశారు. భవిష్యత్ లో b ఎదురయ్యే సమస్యలైన వాతావరణ మార్పులు, నిరుద్యోగం, ఒత్తిడులు, నైతిక విలువల తగ్గుదల వంటి అంశాలకు పరిష్కారంగా విలువాధారిత, నైపుణ్య కేంద్రిత, సమగ్ర విద్య అవసరమన్నారు. BSB అభివృద్ధి చేసిన పాఠ్య ప్రణాళిక శాస్త్రీయ ఆలోచనలతో పాటు ఆధ్యాత్మిక విలువలను కూడా విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు.
డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు దేశ భవిష్యత్ కు మూల స్తంభం, దేశ అభివృద్ధికి బలమైన పునాది ఉపాధ్యాయుడే అనే స్పష్టం చేశారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉపాధ్యాయునికి గౌరవం, శిక్షణ, ప్రాధాన్యత ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. పాఠశాలలు "మార్పు ఆలయాలు" కావాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయి సమన్వయం డా. కుల్భూషణ్ శర్మ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, విద్యా సంస్థలు కలిసి ఉన్నతమైన బోధన విధానాలు, ఉపాధ్యాయ శిక్షణలపై సహకారం చేసుకోవాలని సూచించారు. విద్య మార్కులకంటే మిన్నగా మన దేశ ఆత్మను తీర్చిదిద్దే ప్రక్రియగా ఉండాలనీ అన్నారు. బి ఎస్ బి దిశలో తీసుకుంటున్న భారతీయతను గల దృక్పథాన్ని ఆయన మెచ్చుకున్నారు. భారతీయ శిక్ష బోర్డు – జాతీయ గుర్తింపు పొందిన విద్యా మార్గదర్శి, భారతీయ శిక్ష బోర్డు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అంగీకారం పొందిన నేషనల్ బోర్డు. ఏఐయు సమానత్వంతో దేశవ్యాప్తంగా పాఠశాలలకు భారతీయ సాంప్రదాయాన్ని మరియు ప్రపంచ ప్రమాణాలను కలబోసిన విద్యను అందించే అవకాశాన్ని కల్పిస్తోందనీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన తీర్మానాలు చేశారు.
భారతీయ శిక్ష బోర్డును దేశ వ్యాప్తంగా ప్రోత్సహించాలనీ, విలువలతో కూడిన ఉపాధ్యాయ శిక్షణను అమలు చేయాలనీ, ప్రాథమిక స్థాయి నుంచే నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనీ గిరిజన, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల విద్యా సంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలనీ, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజును "జాతీయ విద్యా అంతర్యాన దినోత్సవంగా" ప్రకటించాలి, పతంజలి యోగపీఠం మరియు భారతీయ జ్ఞాన సంస్థలతో సమగ్ర భాగస్వామ్యం పెంపొందించాలనీ తీర్మానం చేశారు. పూజ్య స్వామి రామ్‌దేవ్ జీ మాట్లాడుతూ "విద్య ద్వారా మాత్రమే దేశం నిజమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటుందనీ అన్నారు. భారతీయతను ప్రోత్సహించే విద్యా మార్గంలో ముందుకు వెళ్తున్న విద్యా నాయకులకు ఆశీర్వాదాలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి, ప్రతి తరగతి గదిలో భారతీయ జ్ఞానం వెలుగులా విరజిమ్మాలనీ ఆకాంక్షించారు.
డా. ఎన్పీ సింగ్ ఉక్తి మాట్లాడుతూ "భారతీయ శిక్ష బోర్డు కేవలం బోర్డు కాదు – అది భారత విద్యా పునరుజ్జీవన ఉద్యమమని, మానవ విలువలతో కూడిన, శాస్త్రీయమైన, సంస్కృతిమంతమైన, ప్రపంచస్థాయికి తగిన భారతీయత కలిగిన తరం కోసం మేము కృషి చేస్తున్నాం అని స్పష్టం చేశారు. ఈ జాతీయ స్థాయి విద్యా సమావేశం, భారత విద్యా రంగాన్ని మార్పు దిశగా నడిపించేందుకు ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందనీ భారతీయ శిక్ష గౌరవాన్ని తిరిగి తెచ్చే, జ్ఞానం, నీతి, సామర్థ్యం కలిగిన భవిష్యత్ తరాలకు మార్గం సుగమం చేయడంపై ఐక్యంగా ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఈ సమావేశం ముగిసింది.